**PRESS RELEASE**

# బిగ్ బిలియన్ డేస్ నిర్వహణతో కిరాణాలు, రిటైలర్లకు పండుగ సంబురం తెచ్చిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్

- 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 10,000కు పైగా పిన్ కోడ్స్ లో రిటైలర్లకు ఆనందం కలిగించేలా ఫ్యాషన్, గ్రాసరీ, జనరల్ మర్చండైజ్ లో 5 లక్షల లిస్టింగ్స్ పై ప్రాఫిట్ మార్జిన్ 85శాతం దాకా పెంపు
- బ్యాంకులు, ఫిన్ టెక్ అగ్రగాములతో భాగస్వామ్యంలో 10 వేల నుంచి 25 లక్షల దాకా పరిమితులతో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సభ్యులు 14 రోజుల పాటు వడ్డీరహిత క్రెడిట్ ను పొందగలుగుతారు

బెంగళూరు – అక్టోబర్ 5, 2021: పండుగ సీజన్ సందర్భంగా దేశంలోని లక్షలాది మంది రిటైలర్లు, కిరాణా వ్యాపారులు, చిన్న వ్యాపారదారులు మరింత ఆనందించనున్నారు. ఎందుకంటే ఫ్లిప్ కార్ట్ గ్రూప్ కు చెందిన 'ది బిగ్ బిలియన్ డేస్' వారి కోసం వరుసగా రెండో ఏడాది కూడా మొదలైంది. ఈ విశిష్ట, వార్షిక విక్రయం 2021 అక్టోబర్ 3న ప్రారంభమైంది. 2021 అక్టోబర్ 10 వరకూ కొనసాగనుంది.

దేశంలో 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ స్టోర్స్ లో, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ లో ది బిగ్ బిలియన్ డేస్ సేల్ 1.5 మిలియన్లకు పైగా కిరణా వ్యాపారులకు ఆకర్షణీయమైన వ్యాపారాలను అందిం చనుంది. ఫ్యాషన్ లో 4 లక్షలకు పైగా లిస్టింగ్స్, గ్రాసరీలో 13,500, జనరల్ మర్కండైజ్ లో 25,000కు పైగా ఉత్పాదనలను వీరు ఎంచుకోగలుగుతారు. ది బిగ్ బిలియన్ డేస్ లో కిరాణా వ్యాపారులు, ఆయా ప్రయోజనా లను చివరి అంచె వినియోగదారులకు అందించడం ద్వారా రిటైలర్లు అధిక మార్జిన్ల లాభాలను కూడా పొందగ లుగుతారు.

బెస్ట్ ప్రైస్ సభ్యులు బెస్ట్ ప్రైస్ స్టోర్స్ కు నేరుగా వెళ్లవచ్చు లేదా తమ సౌలభ్యానికి అనుగుణంగా ఫ్లిప్ కార్ట్ హో ల్ సేల్ యాప్ నుంచి ఆర్డర్ చేయవచ్చు. ప్యాకేజ్డ్ ఫుడ్, హోమ్ కేర్, పర్సనల్ కేర్, ఫ్యాషన్, గ్రాసరీ, జనరల్ మర్చండైజ్ వంటి విభాగాల్లో అధిక నాణ్యమైన ఉత్పత్తులపై అత్యుత్తమ డీల్స్ ను పొందవచ్చు.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆదర్శ్ మీనన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ది బిగ్ బి లియన్ డేస్ అనేది రిటైల్ వ్యవస్థకు పండుగ సీజన్ ను తీసుకువస్తుంది. మా సభ్యులకు ఇ-కామర్స్ శక్తిని అందించడం మాకెంతో ఆనందదాయకం. భారతదేశ బి2బి వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు తోడ్పడేవిధంగా, దేశ సరఫరా చెయిన్ ను మరింతగా ఆటుపోట్లకు తట్టుకునేవిధంగా, స్వీయసమృద్ధితో ఉండేలా చేసేలా మా డిజిట ల్ పరిష్కారాలు ఉంటాయి. మా ప్రయత్నాలన్నీ కూడా, కొనుగోళ్లు చేసేందుకు ఇ-కామర్స్ ను ఉపయోగించు కోవడంలో సెల్ఫ్ – స్టార్టర్స్ గా ఉన్న చిన్న వ్యాపారాలకు తోడ్పడం లక్ష్యంగా ఉంటాయి. ఈ పండుగ సీజన్ లో

డిజిటల్ వేదికను గొప్పగా ఉపయోగించుకోవడాన్ని మనం చూడవచ్చు, ఎందుకంటే దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారాలు డిజిటల్ బాట పడుతున్నాయి" అని అన్నారు.

ది బిగ్ బి లియన్ డేస్ పండుగ కార్యక్రమం ఇ- కామర్స్ బ్యాండ్ వ్యాగన్ లో చేరేందుకు, తమ వినియోగదారుల సంఖ్యను పెంచుకునేందుకు ప్రాంతీయ, స్థానిక బ్రాండ్లకు ఉద్వేగభరిత అవకాశాన్ని అందిస్తుంది. అత్యుత్తమ మార్జిన్లను ఆనందించేందుకు, ఆయా ప్రయోజనాలను చివరి అంచె వినియోగదారులకు అందించేందుకు కిరాణాలకు ఇది చక్కటి సమయం. సభ్యులు భారతదేశవ్యాప్తంగా 10,000కు పైగా పిన్ కోడ్స్ లో డోర్ స్టెప్ డెలివరీని ఉపయోగించుకోవచ్చు.

దేశంలో చాలా కిరాణాలు అధికారిక క్రెడిట్ కు యాక్సెస్ కలిగిలేవు. క్రెడిట్ కోసం అవి పంపిణిదారుపై అధార పడి ఉంటాయి. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ స్వల్పకాలిక, పూచీకత్తు రహిత క్రెడిట్ పరిష్కారాలను తన కస్టమర్లకు టెక్ సావీ అగ్రగాముల సాయంతో ఈజీ క్రెడిట్ రూపంలో అందించనుంది. వారు తమ కార్యకలాపాలను వృద్ధి చేసుకోవడంలో సహకరించనుంది. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ తన సభ్యులకు బై నౌ పే లేటర్ ఆప్షన్లతో పాటుగా ఎండ్ టు ఎండ్ డిజిటల్ ప్రాసెస్ ద్వారా 14 రోజుల వడ్డీ రహిత క్రెడిట్ ను అందించనుంది. దీని కింద బ్యాంకులు, ఫిన్ టెక్ అగ్రగాములతో భాగస్వామ్యంలో 10 వేల నుంచి 25 లక్షల దాకా పరిమితులతో క్రెడిట్ ను పొందవచ్చు.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ఇటీవల ఈ వేదికపై జనరల్ మర్చండైజ్ ను జోడించింది. ఇప్పటికే ఇది ఫ్యాషన్ ను 7,000కు పైగా పిన్ కోడ్స్ లో, 1100కు పైగా కొత్త పట్టణాల్లో అందిస్తోంది. ఈ నూతన విభాగంలో 24,000కు పైగా ఉత్పాదనలు అందించబడనున్నాయి. 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో8,000కు పైగా పిన్ కోడ్స్ లో 1350కి పైగా పట్టణాల్లో కిరణాలు, రిటైలర్లకు ఇది తన సేవలను అందించనుంది. ఉత్పాదనలు అహ్మదాబాద్, ఢిల్లీ, జైపూర్, జలంధర్, లూధియానా, మీరట్, పానిపట్, రాజ్ కోట్, సూరత్, తిరుప్పూర్ లలోని అత్యుత్తమ ఉత్పత్తిదారుల నుంచి ఉత్పత్తులు సేకరించబడుతాయి.

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ గురించి:

భారతదేశ అగ్రగామి డిజిటల్ కామర్స్ సంస్థల్లో ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ఒకటి. దీని గ్రూప్ కంపెనీల్లో ఫ్లిప్ కార్ట్, మిం త్రా, ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్, క్లియర్ ట్రిప్ ఉన్నాయి. ఈ గ్రూప్ భారతదేశ అగ్రగామి పేమెంట్స్ యాప్ అయిన ఫోన్ పే లో కూడా మెజారిటీ వాటాదారుగా ఉంది.

2007లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ లక్షలాది వినియోగదారులు, విక్రేతలు, వ్యాపారులు, చిన్న వ్యాపార సంస్థల కు భారతదేశ డిజిటల్ కామర్స్ విప్లవంలో భాగమయ్యేలా చేసింది. 350 మిలియన్లకు పైగా నమోదిత కస్టమ ర్లతో, 80కిపైగా విభాగాల్లో 150 మిలియన్లకు పైగా ఉత్పత్తులను అందిస్తోంది. భారతదేశంలో వ్యాపారాన్ని ప్ర జాస్వామీకరించేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు ఎందరికో యాక్సెస్ ను, అందుబాటును అందించాయి. క స్టమర్లకు ఆనందాన్ని అందించాయి. వ్యవస్థలో ఎన్నో లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించాయి.

ఎంటర్ ప్రె న్యూర్స్ తరాలకు సాధికారికత కల్పించాయి. పరిశ్రమలోనే మొదటివి అని చెప్పదగ్గ ఎన్నో వినూత్నతలు ప్రవేశపెట్టేందుకు ఇక్కడి ఎంఎస్ఎంఈలు మాకు స్ఫూర్తిగా నిలిచాయి. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి అగ్రగామి సేవలకు ఫ్లిప్ కార్ట్ పేరొందింది. కస్టమర్ కేంద్రిత వినూత్నతలు ఆన్ లైన్ షాపింగ్ ను కోట్లాది మంది భారతీయులకు మరింత చేరువ చేశాయి. అందుబాటు ధరలను అందించాయి. గ్రూప్ కంపెనీలతో కలసి ఫ్లిప్ కార్ట్ సాంకేతికత ద్వారా భారతదేశంలో వ్యాపారాన్ని పరివర్తింపజేసేందుకు కట్టుబడి ఉంది.

For more information, please write to media@flipkart.com